RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | గురువారం | 20.06.2024
సంపుటి 314 | సంచిక 1 | పేజీలు : 04 | వెల : రూ.5



## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు తుర్కపల్లి లో ఘన స్వాగతం

**మేడ్చల్ ప్రభాత సూర్యుడు :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారి కరీంనగర్ కు బయలుదేరి వెళుతున్న బండి సంజయ్ కు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట్ మండలంలోని తుర్క పల్లి వద్ద భాజపా మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయనకు శాలువాలు, పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన అక్కడే ఉన్న హోటల్ లో అల్పాహారం తీసుకుని కరీంనగర్ బయల్దేరి వెళ్లారు.



## రైతుల ఖాతాలోకి రూ.20 వేల కోట్లు

### పీఎం కిసాన్ నిధుల విడుదల

### వారణాసిలో పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్, కార్యక్రమంలో విడుదల

**వారణాసి ప్రభాత సూర్యుడు :** రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కిసాన్ సమ్మాన్‌నిధి 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో మంగళవారం నిర్వహించిన, పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్, కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి.నరేంద్ర మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన. పీఎం కిసాన్ 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.


## ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ సూర్యారావుపేటలోని నీటిపారుదల శాఖ గెస్ట్ హౌస్ లోని తన క్యాంప్ ఆఫీసులో వేద మంత్రోచ్ఛరణలు, పండితుల ఆశీర్వచనాలతో బాధ్యతలు చేపట్టారు.జనసేన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత పవన్ చేతికి పవర్ రావడంతో ఆయన అభిమానులు, ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడ ప్రభాత సూర్యుడు

# మహిళలకు రూ. 2,500 పంపిణీకి సిద్ధం






### ఆరు గ్యారెంటీల అమలుపై సర్కార్ దృష్టి

ఇప్పటికే గృహజ్యోతి ద్వారా ఉచిత కరెంట్

మహాలక్ష్మి పథకం క్రింద ఉచిత బస్ ప్రయాణం, 500కే గ్యాస్ పథకాల అమలు

ఇక జూలై నుండి ప్రతి నెల రూ. 2,500 లకు రెడీ

**ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారెంటీ హామీల అమలుపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటికే రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. అర్హులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ప్రతినెలా రూ.2,500 అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ అంశంపై మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు.**

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

అర్హులైన మహిళల ఖాతాల్లో ప్రతినెలా రూ.2,500 చొప్పున త్వరలో జమ చేస్తామని ప్రకటించారు. ఇల్లు లేని పేదలకు సొంత ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు చెల్లిస్తామని తెలిపారు. విపక్షాల ఒత్తిడి నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే సీఎం రేవంత్‌రెడ్డి శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. త్వరలో నిర్వహించబోయే కేబినెట్ భేటీలో కొన్ని పథకాలకు ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ప్రధానంగా రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే ఆరు గ్యారంటీల్లో మిగిలిన హామీలను కూడా అమలు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా మహిళలకు ప్రతినెలా రూ.2,500 చెల్లించే అంశంపై కసరత్తు చేస్తున్నారు. ఇక మహిళలకు రూ.2,500 అందించే పథకానికి కూడా తెల్ల రేషన్‌కార్డును తప్పనిసరి. ఇప్పటికే గ్యాస్, గృహజ్యోతి పథకాలను తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికే ప్రభుత్వం అందిస్తోంది. ఈ క్రమంలో త్వరలో అమలు చేసే ఆర్థిక సాయం పథకం కూడా తెల్ల రేషన్‌కార్డు ఉన్న మహిళలకే ఇవ్వనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. మరోవైపు అర్హుల ఎంపిక విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థికసాయం, పింఛన్లు పొందని వారికి మాత్రమే ఈ పథకం వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే జూలై నుంచి దీనిని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది.



## చల్లగా బీరు కొడుతూ డ్యూటీ

- ఆర్టీఓ ఉద్యోగి ఘనకార్యం
- కమిషనర్ సీరియస్

**మహబూబాబాద్ - ప్రభాత సూర్యుడు**

మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలోని ఓ ఉద్యోగి ఏకంగా ఆఫీస్‌లోనే దుకాణం పెట్టాడు. బిందాస్‌గా బీరు కొడుతూ కొలువు వెలగబెడుతున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సదరు ఉద్యోగి నిర్వాకం వెలుగు చూసింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు అతడిని సర్వీస్ నుంచి తొలగించి ఇంటికి పంపారు. ఈ షాకింగ్ ఘటన జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన సురేష్ డేటాబేస్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అప్లికేషన్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మేనేజ్‌మెంట్ సర్వీస్ వంటి పనులు చేస్తుంటాడు. మంగళవారం ఆఫీస్‌కి వచ్చిన సురేష్ వర్కింగ్ టైంలో తన సీటులో కూర్చుని, టేబుల్‌పై బీరు పెట్టి.. తాగుతూ విధులు నిర్వర్తించాడు. మత్తులో తూలుతూ పనులు చేస్తున్న అతన్ని లైసెన్స్

మిగతా 2లో



మిగతా 2లో

# కెసీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు

తీవ్ర స్థాయికి చేరుతున్న కరెంట్ లొల్లి

విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ

వరదలొస్తే ప్లాంట్లు మునిగే ప్రమాదం ఉందన్న వినలే !

అన్నట్లుగానే 2020లో గోదావరి వరదలతో భద్రాద్రి పవర్ ప్లాంట్ మునక



మిగతా 2లో

## అదే పాత భవనంలోనే సీఎం క్యాంప్ ఆఫీస్

కొత్త భవన నిర్మాణానికి నో చెప్పిన సీఎం

ప్రజాధనం దుర్వినియోగ చెయ్యొద్దు

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# కెసీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ చేపడుతున్న జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, విద్యుత్ శాఖ అధికారి, నాటి విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేత కె. రఘు కమిషన్ ముందు హాజరై నాటి పరిస్థితులను కమిషన్ దృష్టికి తెచ్చారు. నాటి ప్రభుత్వ పెద్దల ఒంటెత్తు పోకడలు, అనాలోచిత, తొందరపాటు నిర్ణయాల కారణంగా విద్యుత్ కొనుగోళ్ల మొదలు, నూతన విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం వంటి పలు అంశాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని వారు కమిషన్‌కు వివరించారు. బీఆర్కే భవన్‌లో కమిషన్ కార్యాలయంలో కమిషన్ ముందు హాజరైన వీరు పలు అంశాలపై సమాచారమిచ్చారు. కొత్తగూడెం జిల్లా మణుగూరు వద్ద గోదావరి తీరంలో 1,080 మెగావాట్ల భద్రాద్రి విద్యుత్ ప్లాంటు, ఏపీలో నిర్మిస్తున్న పోలవరం పూర్తయితే మునిగే ప్రమాదం ఉందని కేంద్రం హెచ్చరించినా వినలేదన్నారు. భవిష్యత్తులో గోదావరికి భారీ వరద వచ్చినా ప్లాంటు మునుగుతుందని ఇంజనీర్లు చెప్పినా, వరద రక్షణ గోడలు కడతామన్నారని చెప్పారు. అనుకున్నట్లుగా 2020 ఆగస్టులో కురిసిన భారీ వర్షాలతో భద్రాద్రి విద్యుత్ కేంద్రంలోపలికీ నీరు చేరిందని ఆయన గుర్తుచేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు టెండర్లు వేయకుండా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్ట్ ఇవ్వడం, ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ పవర్, రెనేవబుల్ ఎనర్జీ వైపు వెళుతుంటే గత పాలకులు థర్మల్ పవర్ వైపు దృష్టి సారించటం వంటి అంశాలను కమిషన్ ముందు లేవనెత్తినట్లు తెలుస్తోంది. నాటి కేంద్ర ప్రభుత్వం చెప్పినా వినకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హడావుడిగా 1000 మెగావాట్ల అదనపు విద్యుత్ కొనుగోలు కోసం ఛత్తీస్‌గఢ్‌తో ఒప్పందాలు చేసుకున్నారనీ, ఈ కొనుగోలుకు ఈఆర్సీ అనుమతి లేకపోయినా, ఉందని అబద్ధాలు చెప్పారని ఆయన కమిషన్ దృష్టికి తెచ్చారు. తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ ఒప్పందం రద్దు చేసుకుందనీ, ఆ అనాలోచిత నిర్ణయంతో ప్రభుత్వంపై కోట్లాది రూపాయల అదనపు భారం పడిరదని తెలిపారు.అనంతరం విద్యుత్ శాఖ అధికారి, జేఏసీ నేత కె. రఘు కమిషన్‌ను కలిసి అనేక అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఛత్తీస్‌ఘడ్‌తో విద్యుత్ కొనుగోలు విషయంలో పాత విధానాలను పక్కనబెట్టిన తీరును కమిషన్‌కు వివరించినట్లు తెలుస్తోంది. వెయ్యి మెగావాట్ల ఒప్పందం జరిగితే ఆ సరఫరాయే సరిగా జరగలేదనీ, అదనంగా మరో వెయ్యి మెగావాట్ల విద్యుత్ కోసం హడావుడిగా ఒప్పందం చేసుకున్నారనీ, తర్వాత తప్పు తెలుసుకుని ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని ప్రయత్నించినా అది సాధ్యపడలేదని, గత ప్రభుత్వ నిర్వాకంతో రూ. 2600 కోట్ల మేర ఖజానా మీద భారంపడిన విషయాన్ని గణాంకాలతో సహా వివరించారు. టెండర్లకు వెళ్లకుండా ఏకపక్షంగా కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ని ఆమోదించొద్దని ఆనాడే తాను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ)కి 10 పేజీల విజ్ఞప్తి లేఖను అందించానని గుర్తుచేశారు.భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌లో సబ్ క్రిటికల్ టెక్నాలజీ అనేది రాష్ట్ర ప్రభుత్వం ఛాయిస్ కాదనీ, 2010లో డిజైన్ చేసిన యంత్రాలను, టెక్నాలజీని బీహెచ్ఈఎల్ సంస్థ.. ప్రభుత్వానికి అంటగట్టిందని, ఇవేవీ నేటి అవసరాలకు పనికొచ్చేవి కాదని తెలిపారు. అసలు ప్లాంటు నిర్మించ తలపెట్టిన లొకేషన్ కూడా సరైనది కాదనీ, పర్యావరణ అంశాలను గాలికొదిలేశారని, గోదావరికి వరద వస్తే ప్లాంటు మునగటం ఖాయమని వివరించారు. యాదాద్రి విషయంలోనూ ఇవే తప్పులు జరిగాయని, నిపుణుల మాటను పక్కనబెట్టి బొగ్గు గనులు లేని చోట ప్లాంటు ఆరంభించారనీ, దీనివల్ల రవాణా చార్జీల భారం పెరిగిందని తెలిపారు. 2016లోనే భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్ల విషయంలో ప్రభుత్వ నిర్ణయాలు సరికావంటూ రెగ్యులేటరీ కమిషన్ ముందు మొత్తుకున్నా లాభం లేపోయిందన్నారు. దీనివల్ల వేల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు.



## చెప్పినట్లు వింటున్న కోడి

**కరీంనగర్ ప్రభాత సూర్యుడు :**జగిత్యాల జిల్లాలో వింత కోడి జనాల్ని ఆకట్టుకుంటోంది. యాజమాని చెప్పినట్టు వింటుంది. మనిషి చెప్పే మాటలు విని పాటిస్తూ అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. కడక్ నాథ్ కోడి ఖతర్నాక్ కోడి అనిపించుకుంటుంది. వివరాల్లోకి వెళ్ళితే జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి మినీ కొళ్ళ ఫారం నిర్వహిస్తు ఉపాధి పొందుతున్నాడు. అందులో 200 వరకు కడక్ నాథ్ రకం కోళ్ళను పెంచుతున్నాడు. అందులో ఓ కోడి వింతగా ప్రవర్తిస్తుంది. మల్లారెడ్డి చెప్పినట్లు వింటుంది. మల్లారెడ్డి తో స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తుంది. రమ్మంటే వస్తుంది. పొమ్మంటే దూరంగా పోతుంది. పో అనగానే ముందుకు ఉరుకుతుంది. వెనక్కి రా అంటే వెంటనే వెనక్కి వచ్చేస్తుంది. యాజమాని మల్లారెడ్డి భుజాల పైకి ఎక్కి తన అప్యాయతను చాటుకుంటుంది. చూపరులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మల్లారెడ్డి సైతం ఆ కోడి పట్ల అమితమైన అభిమానాన్ని చాటుకుంటున్నారుమనిషి చెప్పినట్లు వింటూ వింతగా ప్రవర్తిస్తున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దాన్ని చూసేందుకు జనం వస్తున్నారు. కోడి కావాలని కోరుకునే వారు కూడా లేకపోలేదు. యజమాని మాత్రం ఆ కోడిని విక్రయించడానికి నిరాకరిస్తున్నాడు. తాను చెప్పినట్లు వింటూ తనతో స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తున్న కోడి బతికినంత కాలం తన ఫామ్ లోనే ఉంటుందంటున్నారు. ఇలాంటి కోడి దొరకడం అరుదని చిన్నప్పటి నుంచి తాను చెప్పినట్లు విని ఇప్పుడు అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుందని తెలిపారు.ఎవరైనా ఏదైనా చెప్తే క్షణాల్లో మర్చిపోతే కోడి మైండ్ అంటూ నిందిస్తారు. ఎందుకంటే కోడి బూడిదలో పొర్లినప్పుడు వచ్చే ఆలోచన బయటకు వచ్చి బూడిద దులిపితే అంతా మరిచిపోతుందట.అందుకే కోడికి ఏది గుర్తుండదు కాబట్టి మనిషి కూడా మర్చిపోతే కోడి మైండోడా అంటారు. కానీ ఇప్పుడు లక్ష్మీపూర్ లో కడక్ నాథ్ కోడి యవ్వారాన్ని చూసిన తర్వాత దానిది కోడి మైండ్ కాదు మనిషి మైండేనని భావించే పరిస్థితి ఏర్పడిరది. ఇప్పుడు ఆ కోడి కడక్ నాథ్ కోడి కాదు, ఖతర్నాక్ కోడి అంటున్నారు.



## ఇంటర్ విద్యపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**మాజీ మంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** ఇంటర్ విద్యపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం వహిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ప్రారంభమై 19 రోజులు అవుతున్నా, ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు అందించకపోవడం బాధ్యతారాహిత్యం. ప్రజా పాలన అని ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వానికి విద్య మీద, విద్యార్థుల భవిష్యత్తు మీద ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. 422 జూనియర్ కాలేజీల్లో లక్షా 60 వేల మంది పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారు. వారికి నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని కొన్ని జూనియర్ కాలేజీల్లో మొదటి ఏడాది జీరో అడ్మిషన్స్ నమోదవడం పట్ల ప్రభుత్వం దృష్టి సారించి ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలి. పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు, జూనియర్ కాలేజీల్లో విధులు నిర్వర్తించే 1654 గెస్ట్ ఫ్యాకల్టీ రెన్యువల్ చేయాలని, రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జూనియర్ కాలేజీల్లో పోస్టులు మంజూరు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## చల్లగా బీరు కొడుతూ డ్యూటీ

మొదటిపేజీ తరువాయి..

కోసం వెళ్లిన ఓ వ్యక్తి చూసి, తన ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో అది కాస్తా వైరల్‌గా మా రింది. దీనిపై సమాచారం అందుకున్న డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ సీరియస్‌గా పరిగణించారు. వెంటనే సురేశ్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. అతని స్థానంలో మరో ఉద్యోగిని రిక్రూట్ చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్‌లో డీటీఓగా పనిచేస్తున్న సురేశ్‌ను ‘దుష్ప్రవర్తన’, ‘రిక్రూట్‌మెంట్ నిబంధనలు, షరతుల ఉల్లంఘన కారణంగా అతన్ని విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. కాగా ఇటీవల కాలంలో మహబూబాబాద్ ఆర్టీఏ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారింది. ఇటీవల ఈ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి.. ఆరుగురు ఏజెంట్లు, ఓ డ్రైవర్ వద్ద రూ.46 వేల నగదు సీజ్ చేశారు. ఇప్పుడు అక్కడ ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగం చేస్తున్న వ్యక్తి బీరు తాగుతూ నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తించ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. డీటీవో నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ప్రొటెం స్పీకర్ గా గోరెంట్ల బుచ్చయ్య చౌదరి



**విజయవాడ - ప్రభాత సూర్యుడు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరికి మంత్రి పయ్యావుల కేశవ్ ఫోన్ చేసారు. ప్రొటెం స్పీకర్గా వ్యవహరించాలని పయ్యావుల కోరారు. అందుకు బుచ్చయ్య చౌదరి అంగీకరించారు. బుచ్చయ్య ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.**

## అదే పాత భవనంలోనే సీఎం క్యాంప్ ఆఫీస్

- కొత్త భవన నిర్మాణానికి నో చెప్పిన సీఎం
- ప్రజాధనం దుర్వినియోగ చెయ్యొద్దు
- ఉన్న భవనాలనే ఉపయోగించు కుందామని సూచన
- పైగా ప్యాలస్, పోలీస్ టవర్స్ పరిశీలన
- ఫైనల్ గా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంమే (ఎంహెచ్ఆర్డి ) ముఖ్యమంత్రి కార్యాలయం

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం ప్రభుత్వం కొత్త క్యాంపు కార్యాలయాన్ని సిద్ధం చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 6 నెలలవుతున్నా, నేటి వరకు ఆయనకంటూ ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయం లేదు. ప్రభుత్వ సమీక్షలు వగైరాలను ఇప్పటివరకు ఇంటినుంచి లేదా సచివాలయం నుంచే నిర్వహిస్తూ వచ్చారు. గత ప్రభుత్వ హయంలో సీఎం అధికార నివాసాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ భవనాన్ని ప్రజాభవన్‌గా పేరు మార్చి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా మార్చగా, మరో భాగంలో మంగళ, శుక్రవారాల్లో ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమానికి వాడుతున్నారు. ప్రస్తుతం ఎన్నికల హడావుడి ముగియటంతో సీఎం పాలన మీద ప్రత్యేకంగా దృష్టిపెట్టటంతోపాటు రోజూ సీఎంను కలిసేందుకు వందలాది సందర్శకులు రావటంతో ముఖ్యమంత్రి కోసం పూర్తి స్థాయి క్యాంపు కార్యాలయం అవసరం ఏర్పడిరది. దీనికోసం తొలుత నూతన కార్యాలయం నిర్మిస్తే ఎలా ఉంటుందనే కోణంలో అధికారులు ఆలోచించగా, దానికి ముఖ్యమంత్రి నో చెప్పినట్లు సమాచారం. తన కార్యాలయం కోసం అనవసరంగా ప్రజాధనం వెచ్చించటానికి బదులు ఉన్న భవనాల్లోనే ఏదో ఒకదానిని వాడుకుంటే సరిపోతుందని ఆయన సూచించారు. దీంతో అధికారులు పైగా ప్యాలెస్, పోలీస్ టవర్స్ కార్యాలయంతోపాటు పలు ప్రభుత్వ ఆఫీసులను అధికారులు పరిశీలించారు. వాటిలో భద్రత, సౌకర్యాల పరంగా కొత్త నిర్మాణాల అవసరమయ్యేలా ఉండటంతో, అంతిమంగా, జూబ్లీహిల్‌స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్ హెచ్ఆర్డీసీ) అయితే బాగుంటుందనే అంచనాకు వచ్చారు. సుమారు 45 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాంగణంలో ఒకేసారి దాదాపు 150 మంది కూర్చునే సామర్థ్యం కలిగిన నాలుగు హాళ్లు, 375 ఏసీ రూములు, పరిపాలక మండలి సమావేశం నిర్వహణకు వీలుగా బోర్డ్ రూమ్, 250 మంది కూర్చునే ఆడిటోరియం, అతిథులకు ఆశ్రయం ఇవ్వడానికి మంజీర, కృష్ణ, గోదావరి, తుంగభద్ర పేర్లతో వేర్వేరు బ్లాకులు ఉన్నాయి. ఈ ప్రాంగణంలో సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తే రోజువారీ జరిగే కార్యకలాపాలకు భద్రతా పరమైన ఇబ్బందులు కూడా ఉండవనే అంచనాకు వచ్చారు ఎంసీఆర్ హెచ్ఆర్డీసీ ప్రాంగణంలోని గుట్ట మీద ఉన్న బ్లాక్‌లోకి సీఎం క్యాంపు కార్యాలయాన్ని మార్చితే, తక్కువ ఖర్చుతోనే దీనిని క్యాంపు కార్యాలయంగా వాడుకోవచ్చని భావించి, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి సమీపంలో రేవంత్‌రెడ్డి నివాసం ఉంది. ఇప్పుడు అక్కడి నుంచే సచివాలయం, ప్రజాభవన్‌కు వెళ్తున్నారు. ప్రస్తుతం సీఎం నివాసానికి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రానికి దూరం కూడా తక్కువ కావటం వల్ల రాకపోకలకు సులభంగా ఉంటుందని, ట్రాఫిక్ ఇబ్బందులూ ఉండవని, అలాగే నగరం మధ్యలో ముఖ్యమంత్రి కార్యాలయం అందుబాటులోకి తీసుకు రావటం వల్ల సామాన్యులకూ అది వెసులుబాటుగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక, ఇక్కడున్న మానవ వనరుల అభివృద్ధి సంస్థను ప్రజాభవన్‌లోని మరో భవనంలోకి తరలించనున్నారని తెలుస్తోంది.



## 5 నెలలు..18 లక్షల ఉల్లంఘనలు

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనల కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పోలీసులు ఎన్నిసార్లు చెప్పిన ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నారు వాహనదారులు. వివిధ కారణాల చేత పట్టుబడిన వాహనదారులు ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నా తమకేంటిలే అన్న ధీమాని వ్యక్తం చేస్తూ.. వాహనదారులు ప్రయాణిస్తున్నారు. అడుగడుగునా ట్రాఫిక్ చెకింగ్ పాయింట్స్ ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ.. రూల్స్?ను అతిక్రమిస్తూ ప్రయాణం చేస్తున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నగరంలో పెరిగిపోవడంతో.. ఐదు నెలల్లోనే 18 లక్షలకు పైగా కేసులను నమోదు చేశారు ట్రాఫిక్ పోలీసులు. హెల్మెట్ ధరించరు రాంగ్ రూట్లో వెళ్తూ ఉంటారు సీసీ కెమెరాలు ఉన్నా వాటి కళ్ళు కప్పి నెంబర్ ప్లేట్లను సైతం కనపడుండకుండా మాస్కులతో.. చున్నీలతో కవర్ చేస్తారు. ఎన్ని సమావేశాలు, సదస్సులు నిర్వహించినా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు వాహనదారులు. ఈ ఏడాది వ్యవధిలోని ఏకంగా 18 లక్షలకు పైగా కేసులను నమోదు చేశారు ట్రాఫిక్ పోలీసులు. నగరంలో చాలా ప్రాంతాల్లో యూటర్న్లు ఎక్కువగా దూరంగా ఉండడంతో.. రాంగ్ రూట్లోకి వెళ్లి ప్రాణాలను కోల్పోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, మైనర్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్లు లేకపోవడం, రాంగ్ పార్కింగ్ ఈ విధంగా ఎన్నో కేసులను నమోదు చేస్తున్నారు పోలీసులు. అయినప్పటికీ ఏమాత్రం చలనం లేకుండా తమ ఇష్టానుసారంగా వెళుతూ ఉన్నారు. వాహనదారులు అయితే 2023లో 9,40,670 కేసులు హెల్మెట్ లేని వారిపై కేసులను నమోదు చేయగా 2024లో 11,46,698 కేసులను నమోదు చేశారు. ఈ విధంగా 2023లో 14,27,933 కేసులు నమోదు కాగా ఈ ఐదు నెలల్లో 18 లక్షలకు పైగా కేసులను నమోదు చేశారు ట్రాఫిక్ పోలీసులు. దీనిని బట్టి చూస్తే ఈ రూల్స్?ను మరింత కఠినతరం చేసి ట్రాఫిక్ ఉల్లంఘనలను అతిక్రమించకుండా చర్యలు తీసుకోవాలి అని కొంతమంది వాహనదారులు తెలియజేస్తున్నారు.

**నగరంలో గంజాయి చాక్లెట్లు**

గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్మడం ట్రెండిరగ్‌గా మారింది. ఆశా చాక్లెట్, న్యూట్రిన్ చాక్లెట్, క్యాడ్‌బరీ చాక్లెట్ లాగే గంజాయి చాక్లెట్ కూడా మార్కెట్‌లో ఈ మధ్య కనిపిస్తుంది. గంజాయితో తయారైన మాయదారి చాక్లెట్ ముక్కలివి. చాక్లెట్టే కదా అని ఓపెన్ చేస్తే? లోపల నల్లటి పదార్థం.. గుప్పుమన్న గంజాయి వాసన. ఒక్కో చాక్లెట్ ధర మినిమమ్ 15 రూపాయలు. మాగ్జిమమ్ 30 రూపాయలు. మొదట్లో ఫ్రీగానే ఇచ్చి తియ్యటి మాటలతో చిన్నపిల్లల్ని మచ్చిక చేసుకుంటారు.. వాళ్లు కొద్దికొద్దిగా బానిసలుగా మారాక.. పైసలిస్తేనే చాక్లెట్లంటూ కౌంటర్లు తెరుస్తారు. మత్తు చాక్లెట్లు తయారుచెయ్యడం, తెలిసిన వాళ్లకి మాత్రమే అమ్మడం, స్కూల్స్, కాలేజీల దగ్గర పాన్ డబ్బాలే అడ్డాలుగా చిన్నపిల్లలే టార్గెట్‌గా అమ్మకాలు జరపడం.. ఇలా కల్చర్ ఇప్పుడు గుబులు రేపుతోంది. ఉత్తర్‌ప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రతి శనివారం జరిగే పార్టీలపై ఎక్సైజ్ పోలీసులతో కలిసి డ్రగ్ టాస్క్‌ఫోర్స్ బలగాలు సోదాలు నిర్వహిస్తుంటాయి. ఈ క్రమంలోనే ఓ వ్యక్తి బైక్‌పై గంజాయి చాక్లెట్స్ తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.7 లక్షలు విలువైన 1.65 కిలోల గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు సీజ్ చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.. రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరుగుతోన్న దృష్ట్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడిరచారు.



## గాంధీ భవన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు :**ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేనా రెడ్డి గారి ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా హజరయ్యారు. ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టు సాయి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు.



## మళ్లీ ప్రజాక్షేత్రంలోకి గులాబీ బాస్

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**


బిఆర్ఎస్‌ను ట్రాక్‌లో పెట్టడంపై ఆ పార్టీ అధినేత కేసీఆర్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక్క స్థానంలో కూడా గెలవలేక ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ చతికిలపడిరది. ఈ ఓటమి తర్వాత పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయబోతున్నారు కేసీఆర్. దీనికి సంబంధించిన కసరత్తును ఆయన ఇప్పటికే మొదలుపెట్టినట్లు ఆ పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.మరోసారి ఉద్యమ పార్టీ లక్షణాలను పార్టీకి తీసుకొచ్చే దిశగా కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమంలో పార్టీ గ్రామస్థాయిలో కూడా బలంగా ఉండేది. ప్రత్యేకంగా గ్రామస్థాయిలో పార్టీకి నాయకులంటూ లేకపోయినా ప్రజలే కార్యకర్తలుగా పని చేశారు. పార్టీ అనుబంధ సంఘాలు కూడా బలంగా పని చేశాయి. ఉద్యమ సమయంలో ప్రతి రంగానికి ఒక అనుబంధ సంఘాన్ని ఏర్పాటు చేశారు కేసీఆర్. ఆటో యూనియన్ నుంచి సింగరేణి వరకు ప్రతి రంగానికి అనుబంధ సంఘం ఉంది. కానీ 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీతో సహా అనేక అనుబంధ సంఘాలు బలహీనపడ్డాయి. పార్టీకి అనుబంధంగా పనిచేసే టీచర్స్ యూనియన్ కూడా ఉనికి కోల్పోయింది. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో చురుగ్గా పనిచేసిన పార్టీ విద్యార్థి అనుబంధ సంఘం టిఆర్ఎస్వి గత పదేళ్లుగా ఎక్కడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టలేదు. యూత్ విభాగానికి అసలు నాయకత్వమే లేకుండా పోయింది.ఇక పార్టీ విషయానికొస్తే పొలిటికల్ బ్యూరో గత పదేళ్లుగా క్రియాశీలకంగా పనిచేయలేదు. పార్టీకి జిల్లా అధ్యక్షులున్నా పూర్తి స్థాయి జిల్లా కమిటీలు లేవు. ఇక రాష్ట్ర కమిటీలో అన్ని బాధ్యతల్ని భర్తీ చేయలేదు. జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్యేలు, ఎంపీలను నియమించడం వల్ల అక్కడ కూడా అనేక సమస్యలు తలెత్తాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఎదురుదెబ్బ తగలడంతో.. కేసీఆర్ నష్టనివారణ చర్యలకు పూనుకుంటున్నారు. పార్టీని ట్రాక్‌లో పెట్టడంపై ఫుల్ ఫోకస్ చేసిన ఆయన.. ఈ దిశగా పార్టీలో ప్రక్షాళన చేపట్టడంపై దృష్టిసారించారు.గత కొద్ది రోజులుగా ఫామ్ హౌస్‌లోనే ఉన్న గులాబీ బాస్.. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికలు రచిస్తున్నారట బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నందున.. ఇక ప్రజా సమస్యలపై పోరాడేందుకు పార్టీని సమాయత్తం చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ప్రజా పోరాటాలను విజయవంతం చేయడంలో అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరముందని భావిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేలు మాత్రమే పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను పక్కనపెట్టి యువతకు జిల్లా అధ్యక్షులుగా అవకాశాలు ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా కమిటీల నియామకం కోసం ఒక అడహక్ కమిటీ వేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే పొలిట్ బ్యూరో సహా రాష్ట్ర కమిటీని పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని భావిస్తున్నారు. మండలాల వారిగా.. గ్రామాల వారిగా జెండా పండుగ నిర్వహించి కొత్త కమిటీలు పని చేయనున్నాయి.కేసీఆర్ కూడా ఏదో ఒక కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు.. రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేపట్టాలని భావిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. జిల్లా కమిటీలు, అనుబంధ సంఘాలతో ఎప్పటికప్పుడు సమావేశమవుతూ పార్టీ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయనున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీకి పూర్వ వైభవం సాధించాలని కేసీఆర్ ఉవ్విళ్లూరుతున్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# నేడు ప్రపంచ శరణార్థుల దినోత్సవం

**ప్రభాత సూర్యుడు ప్రత్యేక ప్రతినిధి**

ప్రపంచ శరణార్థుల దినోత్సవం ప్రతి ఏట జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ప్రపంచంలోని శరణార్థుల గురించి అవగాహన కలిపించడంకోసం ఈ దినోత్సవంను జరుపుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత శరణార్థుల అంశం ప్రధాన సమస్యగా మారడంతో శరణార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి 1950, డిసెంబర్ 14న ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో అనేక దేశాల్లో నిరంతరం జరుగుతున్న యుద్ధాలు, అంతర్గత పోరాటాల ఫలితంగా అనేకమంది ప్రజలు నిర్వాసితులై శరణార్థులుగా మారుతూనే ఉన్నారు. ఈ పరిణామాల కారణంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2000, డిసెంబరు 4న సమావేశమై ప్రతి సంవత్సరం జూన్ 20న "అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం" జరపాలన్న 55/76 తీర్మానాన్ని ఆమోదించింది. 2001లో తొలిసారి జరిగిన అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవాన్ని 1951లో జరిగిన శరణార్థుల సదస్సు 50వ వార్షికోత్సవంగా గుర్తించారు. శరణార్థులందరినీ గౌరవించడం, వారి గురించి అవగాహన పెంచడం, వారికి మద్దతు తెలపడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఇతర అంతర్జాతీయ దినోత్సవాల మాదిరిగా ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా ఉత్సవాలు జరుపుకునే రోజు కాదని, శరణార్థులు ఎదుర్కొంటున్న కష్టాలు, అమానవీయ పరిస్థితులు, వాటి వెనుక ఉన్న కారణాలు, వీటన్నిటిని గురించి ప్రపంచ మానవ సమాజానికి తెలియజేసి అవగాహన కల్పించేందుకు ఈ సందర్భాన్ని వినియోగించుకోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి, ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ ('యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ ' యుఎన్‌హెచ్‌సిఆర్) పిలుపుమేరకు ప్రతి సంవత్సరం జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక పౌర సంఘాలు ప్రపంచ శరణార్థుల దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. యుద్ధం, హింస కారణంగా వారివారి స్వస్థలం నుండి పారిపోయి వచ్చిన వారిని ఆదరించి వారికి బతుకుదెరువు చూపెట్టాలని ప్రజలకు తెలుపుతున్నారు. స్థానికంగా జరుగుతున్న ప్రపంచ శరణార్థుల దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం, ప్రపంచ శరణార్థుల దినోత్సవ వీడియోలను చూడటం వాటికి ఇతరులకు పంపించడం, సోషల్ మీడియాలో శరణార్థులపై అవగాహన పెంచడం కార్యక్రమాలు జరుగుతాయి.




## ఈ నెల 24 నుంచి పార్లమెంటు సమావేశాలు

**న్యూ ఢిల్లీ ప్రభాత సూర్యుడు**

ఈ నెల 24 నుంచి జులై 3 వరకు పార్లమెంటు సమావేశాలు జరగను న్నాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు ఈ విషయా న్ని వెల్లడిరచారు. కొత్త ఎంపీలతో ఈ నెల 24, 25 తేదీల్లో ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు వివరించారు. 26న స్పీకర్ ఎన్నిక జరగ నుంది. ఇక 27న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర పతి ముర్ము ప్రసంగిస్తారు. ఎన్డీయే 3.0కి ఇది తొలి సెషన్ కావడం గమనార్హం.




## ఎన్నికల విధుల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా

**ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు**

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** తెలంగాణలో ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల విధుల్లో మరణించిన వారి కుటుంబాలకు ఈసీ ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. రాష్ట్రంలోని 13 మంది ఉద్యోగుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఈసీ ఎక్స్ గ్రేషియాను రిలీజ్ చేసింది. మొత్తం రూ.1.95 కోట్లను విడుదల చేస్తూ సీఈవో వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.




## దేవుడి రూపంలో కిందికి వచ్చిన వ్యక్తి రాహుల్ గాంధీ

**- ఎంపీ మల్లు రవి**


**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**

భయపడకండి నేను మీ ముందు ఉన్నాను అంటూ దేవుడి రూపంలో కిందికి వచ్చిన మనిషి రాహుల్ గాంధీ అని ఎంపి మల్లు రవి అన్నారు. బుధవారం గాంధీ భవన్ లో అయన మీడియాతో మాట్లాడారు. పేద ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. మోడీ పాలనలో జనాలు ఇబ్బంది పడ్డారు. మోడీ 400 సీట్లు వస్తాయని చెప్పి ఇప్పుడు కేవలం 240సీట్లు మాత్రమే వచ్చాయి. రాష్ట్రం లో బీజేపీ ఎంపీలు గెలిచిన చోట ఒక్క చోట బీఆర్ఎస్ కు డిపాజిట్ రాలేదు. మెదక్ లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని హరీష్ చెప్పాడు. అందుకే అక్కడ బీజేపీ గెలిచింది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం లో 40వేల ఓటు కూడా పడవు..బీఆర్ఎసక వాళ్ళు బీజేపీ కి ఓటు వేయమని చెప్పడం తో బీజేపీ కి నాగర్ కర్నూల్ లో ఎక్కువ ఓట్లు వచ్చాయి. నైతికంగా మేము 14 సీట్లు గెలిచాము..బీఆర్ఎస్ బీజేపీ తో కలిసి ఉండక పోతే మాకు 14 సీట్లు వచ్చేవి. 20 గంటలు రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం ఎప్పుడైనా కూలి పోవచ్చని రాహుల్ గాంధీ చెప్పారు.ఎన్డీయే ప్రభుత్వం ఎక్కువ కాలం నిలవదు. నితీష్ కుమార్,చంద్రబాబు దయాదక్షన్నల మీద ఎన్డీయే ప్రభుత్వం నడుస్తుంది. వాళ్లకు ఎప్పుడు కోపం వస్తే అప్పుడు ఈ ప్రభుత్వం కూలిపోతుందని అన్నారు.

# టీవీ9 రజినీకాంత్ కు ఇన్కమ్ ట్యాక్స్ నోటీసులు

- ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లో 11కోట్లతో కొనుగోలు చేసిన అత్యంత ఖరీదైన ఫ్లాట్
- మోకిలాలో 8కోట్లతో కొన్న విల్లా, మియాపూర్ లో కొన్న త్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్
- బినామీ పేర్లతో రియల్ వ్యాపారాలు నడుపుతున్న రజిని
- వీటన్నింటిపై ఆరా తీస్తున్న ఇన్కమ్ టాక్స్ అధికారులు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**



ఇన్నాళ్లు అటు తెలంగాణలో కేటీఆర్ నుంచి ఇటు ఏపీలో జగన్ నుంచి అడ్డంగా దోచుకున్న రజినీకాంత్ కు ఐటీ శాఖ నోటీసులు పంపింది. కోట్లు సంపాదించి దేశంలోనే అత్యంత ధనిక జర్నలిస్టుగా రికార్డుల్లోకి ఎక్కిన రజినీకాంత్ ఇన్ కమ్ ట్యాక్స్ ఎగ్గొట్టినందుకు నోటీసులు పంపారు.. ఇటీవల ఢిల్లీలో ఉన్న కూతుర్ని కలిసేందుకు స్పెషల్ ఫ్లైట్ బుక్ చేసుకుని వెళ్లిన నేపథ్యంలో దానికి సంబంధించిన ఆధారాలు ఇన్ కమ్ ట్యాక్స్ కు పంపారు గుర్తు తెలీని వ్యక్తులు. వైసీపీ ముఖ్యనేత బంధువుకు చెందిన ఎయిర్ లైన్స్ సంస్థ ద్వారా స్పెషల్ ఫ్లైట్ తన వ్యాపార భాగస్వామి నాయుడు అనే వ్యక్తి ద్వారా బుక్ చేసినట్టుగా అందుకు సంబంధించిన ఆధారాలు ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులకు దొరికాయి.. ఒక సాధారణ ప్రైవేట్ ఉద్యోగి స్పెషల్ ఫ్లైట్ బుక్ చేయడం అనేది ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది.. మరోవైపు ఇటీవలే ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లో 11కోట్లతో కొనుగోలు చేసిన అత్యంత ఖరీదైన ఫ్లాట్, మోకిలాలో 8కోట్లతో కొన్న విల్లా, మియాపూర్ లో కొన్న త్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ వీటన్నింటిపైనా ఆరా తీస్తున్నారు ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులు.. వీటితో పాటు బెంగళూరులో రజినీకాంత్ కు సంబంధించిన ప్రీమియర్ రియల్ ఎస్టేట్ కంపెనీపైనా ఇటీవలే ఇన్ కమ్ ట్యాక్స్ దాడులు జరిగాయి.. నెల్లూరు చెందిన కిషోర్ అనే వ్యక్తితో కలిసి గత ఎనిమిదేళ్లుగా ప్రీమియర్ ఇన్ ఫ్రా కంపెనీని నడుపుతున్న రజినీకాంత్.. ఈ సంస్థ బెంగళూరు శివార్లలో అనేక వెంచర్లు వేసింది. అయితే కంపెనీలో ఎక్కడా తన పేరు రాకుండా బినామీలతో నడుపుతున్నాడు రజినీకాంత్.. అటు అమరావతిలో చంద్రబాబు మళ్లీ సీఎం కావడంతో రజినీకాంత్ భూముల రేట్లు అమాంతం పెరిగాయి.. గతంలో అమరావతిలోని కృష్ణాయపాలెంలో కొనుగోలు చేసిన 18ఎకరాల భూమికి సంబంధించి సీఆర్డీయే నుంచి తిరిగి రావాల్సిన ప్లాట్లకు ఇటీవలే దరఖాస్తు చేసుకున్నాడు..అక్కడ అసలు విషయం బయటపడింది.

సీఆర్డీయే నుంచి సమాచారం ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులకు చేరినట్టుగా తెలుస్తోంది.. హైదరాబాద్ రోడ్ నంబర్ 36లో నడుస్తున్న పబ్బులోనూ రజినీకాంత్ కు వాటా ఉంది..జగన్ ప్రభుత్వం దిగిపోయేముందు ఏపీ మంత్రితో కలిసి వైజాగ్ లో మరో పబ్బు స్టార్ట్ చేశాడు..అటు వైసీపీ ప్రభుత్వం నుంచి అందిన కోట్లాదిరూపాయలను క్యాష్ రూపంలోనే తీసుకుని ఆ డబ్బు మొత్తాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టాడు రజినీకాంత్..మరోవైపు వైసీపీ డిజిటల్ మీడియా ఇన్ చార్జ సజ్జలభార్గవ్ రెడ్డితో కలిసి భారీ కుంభకోణానికి పాల్పడినట్టు తెలుస్తోంది.. హైదరాబాద్ లో ఉన్న అన్ని డిజిటల్ ప్లాట్ ఫాంలను వైసీపీకి అనుకూలంగా పని చేసేలా కాంటాక్ట్ కుదుర్చింది రజినీకాంత్.

అయితే ఆ డిజిటల్ ఛానెల్స్, పత్రికలన్నింటికీ పేమెంట్ ఇంకా పెండింగ్ ఉంది. పార్టీ ఓడిపోయింది కాబట్టి పెండింగ్ ఎమౌంట్ ఏదీ ఇప్పించలేనంటూ చేతులెత్తేశాడు రజినీకాంత్.. అటు సజ్జల భార్గవ్ రెడ్డి అటు ఐప్యాక్ సిబ్బందికి,సోషల్ మీడియా సిబ్బందికి ఇవ్వాల్సిన పేమెంట్ మొత్తం ఆపేశాడు రజినీకాంత్, సజ్జల భార్గవ్ రెడ్డి కలిసి తమకు ఇవ్వాల్సిన డబ్బులన్నీ కాజేశారని డిజిటల్ ఛానెల్స్ వాళ్లు ఆరోపిస్తున్నారు.మరోవైపు అటు తెలంగాణ ఎన్నికల్లో ఇటు ఏపీ ఎన్నికల్లో పొలిటికల్ లీడర్ల ఇంటర్వ్యూల పేరుతో భారీ మొత్తంలో వసూలు చేశాడు రజినీకాంత్.. ఒక్కో లీడర్ నుంచి పదిలక్షల నుంచి పాతికలక్షల వరకూ మొత్తం మీద రెండు రాష్ట్రాల్లో కోట్లాదిరూపాయలు వసూలు చేశాడు. వాస్తవానికి ఛానెల్ మార్కెటింగ్ టీమ్ తరపున రావాల్సిన యాడ్ రెవెన్యూ అంతా ఇలా తానే లీడర్లతో డైరెక్టుగా మాట్లాడి మొత్తం నొక్కేశాడు. ఇందుకు తన బినామీ అయిన ధర్మారెడ్డి అనే వ్యక్తి చేతుల మీదుగా జరిగాయి. ధర్మా రెడ్డి, రజినీకాంత్ ఇద్దరూ కలిసి కాజేసిన మొత్తం మీద అటు మైహోమ్ యాజమాన్యం కూడా విచారణ జరుపుతోంది.. కంపెనీకి యాడ్ రెవెన్యూ ఎందుకు రాలేదని మార్కెటింగ్ హెడ్ విచారణ జరిపితే

ఈ వ్యవహారం మొత్తం బయట పడడంతో ఈ విషయాన్ని మేనేజ్మెంట్ కు చెప్పడంతో రజినీ మెడకు చుట్టుకుందట. మొత్తం మీద ఒక్క వైసీపీ పార్టీ అధికారంలో కోల్పోవడంతో రజినీకాంత్ కు కష్టాలు చుట్టముట్టాయి.



# 100 కోట్ల ముడుపులు డిమాండ్ చేసిన కేజ్రీవాల్

- మా వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయి
- రౌస్ అవెన్యూ కోర్టుకు తెలిపిన ఇడి

**న్యూఢిల్లీ ప్రభాత సూర్యుడు**

లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రూ. 100 కోట్ల ముడుపులను డిమాండ్ చేసినట్లుగా తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) బుధవారం రౌస్ అవెన్యూ కోర్టుకు తెలియచేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇడి తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వాదనలు వినిపిస్తూ ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఇడి దాఖలు చేసిన చార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. ఇదే కేసులో సహ నిందితుడైన ఢిల్లీ మాజీ ఉపముఖ్య మంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడం మనీ లాండరింగ్ ఆరోపణలను ఆమోదించినట్లేనని ఆయన తెలిపారు.ఈ కేసులో మనీ లాంరింగ్ జరిగినట్లు ఇడి దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నాయని సంతృప్తి చెందినట్లేనని ఆయన చెప్పారు. రూ. 100 కోట్ల ముడుపులను కేజ్రీవాల్ డిమాండ్ చేసినట్లు సిబిఐ దర్యాప్తులో వెల్లడైందని ఇడి తెలిపింది. కేజ్రీవాల్ అరెస్టుకు ముందే సాక్ష్యాలను తాము సేకరించామని ఎఎస్‌జి రాజు కోర్టుకు తెలిపారు. కాగా..కేజ్రీవాల్ తరఫున న్యాయవాది విక్రమ్ చౌదరి తన వాదనలు వినిపిస్తూ ఏ చార్జిషీట్‌లోను కేజ్రీవాల్ పేరును ప్రస్తావించలేదని తెలిపారు. సిబిఐ నమోదుచేసిన ఎఫ్‌ఐఆర్‌లో కూడా కేజ్రీవాల్‌ను నిందితుడిగా పేర్కొనలేదని ఆయన తెలిపారు. ఇడి చేస్తున్న ఆరోపణలన్నీ పిఎంఎల్‌ఎ కింద కాకుండా సిబిఐ కేసులో వాదనలు వినిపిస్తున్నట్లు ఉందని ఆయన తెలిపారు.మే 10న సుప్రీంకోర్టు తన ఉత్తర్వులలో దిగువ కోర్టులో కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని పేర్కొందని న్యాయవాది తెలిపారు. బెయిల్ ఇప్పిస్తామన్న హామీతో ఇదివరకు అరెస్టు చేసిన సాక్షుల వాంగ్మూలాల ఆధారంగానే మొత్తం కేసు నడుస్తోందని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. క్షమాభిక్ష పెడతామని ప్రలోభ పెట్టి సాక్ష్యం చెప్పించారని, సాక్ష్యం ఇచ్చిన వారి విశ్వసనీయతను సవాలు చేస్తున్నామని న్యాయవాది చెప్పారు. 2022 ఆగస్టులో ఈ కేసు పురుడుపోసుకోగా 2024 మార్చిలో కేజ్రీవాల్ అరెస్టు జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌న అరెస్టు చేయడం దీని వెనుక గల దురుద్దేశాన్ని తెలియచేస్తోందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని కోర్టు జులై 3వ తేదీ వరకు పొగించింది.




## కేంద్ర బడ్జెట్ ఆధారంగా రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గాంధీభవన్లో మీడియాతో మాట్లాడారు. అప్పులు చేసి సంపద సృష్టిస్తాం, ఆ సంపద ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. మహిళా సంఘాలకు ఐదు సంవత్సరాలలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తాం. పార్టీలో కష్టపడి పనిచేసిన వారి సమాచారం అధిష్టానం వద్ద సమగ్రంగా ఉంది.. త్వరలోనే పనిచేసిన వారికి పదవులు అందుతాయి . రైతు రుణమాఫీకి పూర్తిగా మా ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి కుల గణనా చేపట్టాలి తద్వారా దేశ సంపద వనరులు పంచబడాలి. పాలనలోను భాగస్వాములను చేయాలని మా డిమాండ్ అని అన్నారు.

మేడిగడ్డలో మేట వేసిన ఇసుకను తొలగిస్తేనే మరమ్మతు పనులు ప్రారంభమవుతాయి. కేంద్ర బడ్జెట్ ఆధారంగా రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశ పెడతాం. విద్యుత్ కొనుగోళ్లపై న్యాయ విచారణ జరగాలని నిండు సభలో వాటి విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి కోరారు.. న్యాయ విచారణ అంటే వారు ఎందుకు ఆందోళన చెందుతున్నారు అర్థం కావడం లేదు. ఇదేశ సంపద వనరులు దామాషా ప్రకారం పంచబడాలని రాహుల్ గాంధీ సుదీర్ఘ పాదయాత్ర చేశారు.. జనాభా దామాషా ప్రకారం సంపద పదవులు పంచాలని ఆయన ఎన్నికల ముందు కోరారు.. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ ఆలోచనలు అమలు చేస్తున్నాం. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మరోసారి స్పష్టం చేస్తున్నాము వారి ఆలోచనలు ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం. దేశంలో కులగణను జరగాలని రాజీవ్ గాంధీ ఇచ్చిన పిలుపు విప్లవాత్మకమైనదని అన్నారు.

# సంపాదాకీయం

## పెద్దన్నగా మారుతున్న భారత్

ఇటలీలోని అపులియాలో జి7 శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోడీ చేసిన తొలి విదేశీ పర్యటన ఇదే. ప్రముఖ నాయకులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొంటూ థర్డ్ ఇన్నింగ్స్ ప్రారంభించడం ముఖ్యమైన క్షణం. అయితే, పొరుగు దేశాలకు ప్రథమ ప్రాధాన్యం అనే విధానానికి అనుగుణంగా 2024, జూన్ 9వ తేదీ మోడీ 3.0 ప్రమాణ స్వీకారోత్సవానికి పొరుగు దేశాలను ఆహ్వానించడంతో దౌత్య సంబంధాలు ప్రారంభమయ్యాయి. జి7 సదస్సుకు భారత్ ను ఆహ్వానించడం ఇది 11వ సారి. మోడీకి ఆహ్వానం అందడం ఇది వరుసగా ఐదోసారి. ఈ సమావేశాలకు సాధారణ అతిథిగా మోడీ హాజరవుతున్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో మూడో సారి ప్రధానిగా ఎన్నికవడంతో ఇతర దేశాల సీనియర్ నేతల్లో ఒకరిగా మారారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏ దేశంలో కూడా వరుసగా మూడో సారి ప్రధాని, అధ్యక్షుడిగా ఎన్నికైన నాయకుడు లేడు. దీంతో మోడీ స్థానం మరింత బలంగా మారింది. మోడీని ఆహ్వానించిన ఇటలీ ప్రధాని గియోర్జియా మెలోనీ కూడా యూరోపియన్ ఎన్నికల్లో విజయంతో ఎగ్జయిటింట్ గా ఉంది. ఇది ఆమె మితవాద పార్టీని ఇటాలియన్ రాజకీయ విజయాల్లో అగ్రస్థానానికి తీసుకెళ్లింది. ఇతర జి7 నాయకుల్లో, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ ఇద్దరూ యూరోపియన్ ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొన్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునక్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ ఏడాది జరగబోయే ఎన్నికల్లో బలమైన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిడా బతికే ఉన్నప్పటికీ సెప్టెంబర్ తర్వాత ఆయన కొనసాగడం ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. ఈయూ కమిషన్ నేత ఉర్సులా వాన్ డెర్ లేయెన్ మరో సారి వచ్చే అవకాశం ఉంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో 2025, అక్టోబర్ లో ఎన్నికలను ఎదుర్కొనబోతున్నారు.మధ్యధరా సముద్రానికి సరిహద్దుగా ఉన్న ఆఫ్రికా, ముఖ్యంగా ఉత్తర ఆఫ్రికాపై దృష్టి పెట్టేందుకు మెలోనీ జి7లో అధ్యక్ష బాధ్యతలు తీసుకున్నారు. దక్షిణ ఇటలీని 'బూటు'గా భావిస్తే, దక్షిణ రాష్ట్రం బారిలో ఉన్న అపులియా బూటులోని 'మడమ' భాగంలో ఉంది. ఇది తక్కువ సంపన్న ప్రాంతం. ఇటలీ దక్షిణ ప్రాంతానికి వెళ్లడం ద్వారా గ్లోబల్ సౌత్ ను ఉత్తమంగా చూడగలిగే పాయింట్ ను ఎంచుకున్నానని మెలోనీ మధ్యవర్తులతో చెప్పారు. అపులియా అయోనియన్`అడ్రియాటిక్ సముద్రాల మధ్యన ఉంది.భారత్ తో మొదలుకొని గ్లోబల్ సౌత్ లీడర్లను మెలోనీ జి7కు ఆహ్వానించారు. అర్జెంటీనా కొత్త అధ్యక్షుడు అల్జీరియా, జీ20 చైర్ బ్రెజిల్, జోర్డాన్, కెన్యా, ఏయూ చైర్ మౌరిటానియా, ట్యునీషియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లను ఆమె ఆహ్వానించారు. దక్షిణాఫ్రికాలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుండడంతో ఆ ప్రభుత్వం లేకుండా పోయింది. దీంతో నాలుగు బ్రిక్స్ దేశాలకు ఆహ్వానం అందింది.ఉ7 గోల్డెన్ జూబ్లీ సదస్సుకు బయలుదేరిన ప్రధాని మోడీ జి7 సదస్సులో జి20, జి7 దేశాల మధ్య మరింత సమన్వయం తీసుకురావాలని, ఇటలీతో సంబంధాలను పెంపొందించుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. 2021లో జి20 సదస్సులో మోడీ పాల్గొన్నారు. ఉ20తో సహా గతేడాది 2 సార్లు శిఖరాగ్ర సమావేశంతో పాటు మెలోనీ భారత్ లో పర్యటించారు. ద్వైపాక్షిక ఎజెండాలో మరింత వేగాన్ని, ఖచ్చితత్వంగా భారత్`ఇటలీ ఉండాలని ఇరు దేశాల ప్రధానులు కోరారు. ఇండో పసిపిక్, మెడిటరేనియన్ ప్రాంతాలను అనుసంధానం చేయడం, వాటిని స్వేచ్ఛగా, బహిరంగ జలమార్గాలుగా ఉంచడం, చైనా ఆధిపత్యం నుంచి ముప్పును తగ్గించేందుకు ఆర్థిక సినర్జీని ఉపయోగించుకోవడం కూడా భారత్ ప్రయత్నాలే. జి7 దేశాలు భారత్ తమ వైపునకు రావాలని కోరుకుంటున్నాయని స్పష్టమవుతోంది. భారీ మార్కెట్ తో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆర్థిక ప్రతిష్ఠ పెరగడం ఉ7 దేశాలకు కీలకంగా మారింది. ముఖ్యంగా ఐరోపా ఉక్రెయిన్ సంక్షోభం, రష్యాతో వాణిజ్య, ఇంధన సంబంధాలకు విఘాతం, చైనాతో అసమాన ఆర్థిక భాగస్వామ్యాన్ని అనుభవిస్తోంది. కృత్రిమ మేధ (ఏ ఐ), ఇంధనం, ఆఫ్రికా, మధ్యధరా సముద్రంపై దృష్టి సారించిన మోడీ జి7 సదస్సులో పాల్గొన్నారు. తొలిసారి జి7 సమావేశానికి హాజరైన పోప్ ఫ్రాన్సిస్ ఎఐ, మానవులకు మధ్య ఉన్న సంబంధం గురించి ప్రసంగించారు. గతేడాది భారత్ అధ్యక్షతన జరిగిన జి20 శిఖరాగ్ర సమావేశం ఫలితాలు, జి7 ఎజెండా మధ్య సమన్వయాన్ని నొక్కి చెప్పేందుకు, గ్లోబల్ సౌత్ పై దృష్టి పెట్టేందుకు మోడీ ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు.అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలను కోరడంతో పాటు, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తూనే, నిర్ణయాల తీసుకునేందుకు భారత్ ఆసక్తి చూపడం లేదు. ఉదాహరణకు కృత్రిమ మేధను శాసించే నిబంధనలపై నిర్ణయం తీసుకోవడంలో భారత్ భాగస్వామ్యం కావాలి. కానీ భారత్ రూల్ టేకర్ గా కాకుండా రూల్ మేకర్ గా ఉండాలని కోరుకుంటోందని మోదీ జోక్యంతో స్పష్టమవుతోంది. సమయం తక్కువగా ఉన్నందున, మోడీ భాగస్వామ్య పక్షాలను కాకుండా జి7 నాయకులను కలిసేందుకు ఉపయోగించుకున్నారు. వీరిని 'మెలో`డీ' అని పిలుచుకునే మెలోనీతో మోడీ భేటీ మోదీ, మెలోనీల మధ్య స్పష్టమైన సాన్నిహిత్యాన్ని చూపింది. ఇది ద్వైపాక్షిక సంబంధాల్లో వైవిధ్యానికి దారి తీసింది. వ్యూహాత్మక భాగస్వామ్యం పెరుగుతోంది. ఉమ్మడి రక్షణ ఉత్పత్తి, భాగస్వామ్యం అంశాలు గణనీయమైన పురోగతిని చూపుతున్నాయి.ఫ్రాన్స్, యూకే, జర్మనీ, జపాన్ తో ద్వైపాక్షిక సంబంధాల్లో ఉన్న ఆలోచనల గురించి మోడీ తన సహచరుల సమావేశంలో చర్చించారు. తన మూడో పదవీకాలంలో దాని ముఖ్యమైన భాగస్వాములను నిమగ్నం చేసేందుకు భారతీయ ఆసక్తిని పునరుద్ధరించారు.ప్రస్తుతం కొత్త పునఃసమీక్షలు అవసరం లేదని, ద్వైపాక్షిక ఎజెండాను కొనసాగించవచ్చని, భారత్ లో కొనసాగింపును చూసి ఈ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే వారం అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సుల్లివన్ భారత్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ తో పాటు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.మోడీతో నేరుగా సమావేశం కాని ఏకైక జి7 నాయకుడు కెనడాకు చెందిన జస్టిన్ ట్రూడో. కానీ మోడీ ఆయనను విస్మరించలేదు, సమావేశం సందర్భంగా వారు కొద్దిసేపు సంభాషించారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తో మోడీ కొద్దిసేపు చర్చలు జరిపారు.జి7లో భారత్ ఉనికి ఆర్థిక ఔచిత్యాన్ని, బలమైన ప్రజాస్వామ్య వేర్లను సృష్టిస్తోంది. ఈ రెండిరటినీ జి7 ప్రమోట్ చేస్తుంది. రెండేళ్ల క్రితం ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత జి7 సదస్సుకు సాధారణ ఆహ్వానితుడిగా ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో మోడీ సమావేశమయ్యారు. గతేడాది హిరోషిమా జి7 సదస్సులో కూడా మోడీ ఆయనను కలిశారు. జి7 శిఖరాగ్ర సమావేశం తర్వాత స్విట్జర్లాండ్ లో శాంతి చొరవకు విరుద్ధంగా కనిపిస్తోంది. మోదీ ఇచ్చిన శాంతి సందేశం స్పష్టంగా ఉందని, స్విస్ సదస్సుకు రష్యాను ఆహ్వానించకపోవడం, చైనా గైర్హాజరు కావడంతో భారత్ అక్కడ అధికారిక స్థాయిలో పాల్గొంటోంది. అలాగే, ఉక్రెయిన్, గాజాలో కొనసాగుతున్న యుద్ధాలపై శాంతి సందేశాలను వినిపించలేదు. ఎందుకంటే ఈ ఏడాది చివరలో అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలపై ఇది ఆధారపడి ఉంటుంది. అందువల్ల, తెలివిగా, భారత్ ఈ సమస్యలపై ఎక్కువగా స్పందించలేదు. కానీ తన స్థిరమైన విధానాన్ని స్పష్టంగా వివరించింది.ప్రమాణ స్వీకారోత్సవానికి పొరుగు దేశాధినేతలను ఆహ్వానించడం ఇప్పుడు జి7 దేశాలతో ప్రధాన సంభాషణ తరువాత, జూలైలో, ఆస్తానాలో జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో రష్యా, చైనాను కలిసే అవకాశం భారత్ కు లభిస్తుంది.అందువల్ల జి7 సదస్సులో మోడీ పాల్గొనడం దేశానికి ప్రయోజనకరమని విశ్లేషకులు భావిస్తున్నారు. మోదీ 3.0లో భారత దౌత్యానికి ఈ ప్రారంభ శిఖరాగ్ర సదస్సుల ద్వారా ఎంతో ప్రయోజనం ఉంది అని చెప్పుకుంటున్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఏపీ సీఎం చంద్రబాబు అధికారుల ఏరివేత షురూ!

అమరావతి - ప్రభాత సూర్యుడు

ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న చంద్రబాబు దూకుడు ప్రదర్శిస్తున్నారు. పాలనలో తనదైన మార్క్ చూపిస్తు న్నారు. పాలన, ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబు తాజాగా ఐఏఎస్ అధికారులపై దృష్టి పెట్టారు.ఏపీలో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. తాజాగా ఈరో జు ఐఏఎస్ అధికారులను ట్రాన్స్ ఫర్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, వైసీపీ ప్రభుత్వంలో జగన్ కు అనుకూలంగా పని చేశారని ఆరోపణలు ఎదు ర్కొంటున్న అధికారులకు షాక్ తగిలింది. పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ను జీఏడీకి అటాచ్ చేసింది చంద్రబాబు సర్కార్. శ్రీలక్ష్మి స్థానంలో అనిల్ కుమార్ సింఘాల్ ను పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ప్రవీణ్ ప్రకాశ్ స్థానంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా కోన శశిధర్ ను నియమించారు.

### రాష్ట్రంలో మొత్తం 19 మంది ఐఏఎస్‌లు బదిలీ

- పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి జీఏడీకి అటాచ్
- ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ జీఏడీకి అటాచ్
- పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ జీఏడీకి అటాచ్
- జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శిగా శశిభూషణ్ కుమార్
- వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్
- కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ ద్వివేది
- పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్ సింఘాల్
- పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా సిద్ధార్థ్ జైన్
- ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్
- నైపుణ్యాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శిగా సౌరభ్‌గౌర్‌కు అదనపు బాధ్యతలు
- పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా కోన శశిధర్
- ఐటీ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా కోన శశిధర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు
- ఉద్యాన, మత్స్యశాఖ సహకార విభాగాల కార్యదర్శిగా బాబు.ఎ



- ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్‌గా కాటమనేని భాస్కర్
- ముఖ్యమంత్రి కార్యదర్శిగా ప్రద్యుమ్న
- ఆర్థికశాఖ వ్యయ విభాగం కార్యదర్శిగా ఎం.జానకి
- పశుసంవర్ధకశాఖ కార్యదర్శిగా ఎం.ఎం.నాయక్
- గనులశాఖ కమిషనర్, డైరెక్టర్‌గా తిరుపతి కలెక్టర్ ప్రవీణ్ కుమార్
- ఏపీఎండీసీ ఎండీగా ప్రవీణ్ కుమార్‌కు అదనపు బాధ్యతలు
- తిరుపతి జేసీకి జిల్లా కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు
- జీఏడీకి రిపోర్ట్ చేయాలని మురళీధర్‌రెడ్డికి ఆదేశాలు
- ఆర్థికశాఖ కార్యదర్శిగా వి.వినయ్ చంద్



## చిరంజీవి మాజీ అల్లుడు శిరీష్ మృతి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మెగాస్టార్ చిరంజీవి రెండో కుమార్తె శ్రీజను ప్రేమించి వివాహం చేసుకొని ఆ తర్వాత విడాకులు తీసుకున్న శిరీష్ భరద్వాజ్ కన్నుమూశాడు. ఒకప్పుడు మెగాస్టార్ చిరంజీవి చిన్న కుమార్తె శ్రీజను శిరీష్ భరద్వాజ్ ప్రేమించి పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నారు. 2007లో వీరి వివాహం జరిగింది. అప్పట్లో ఈ వివాహం పెను సంచలనానికి కేంద్ర బిందువుగా మారింది. ఆ తర్వాత వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. అదనపు కట్నం కోసం శిరీష్ తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని శ్రీజ పోలీసులకు సైతం ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే 2014లో వారికి విడాకులు అయ్యాయి. ఆ తర్వాత శ్రీజ కళ్యాణ్ దేవ్ ని 2016లో వివాహం చేసుకున్నారు. ఇక శిరీష్ శ్రీజ జంటకు ఒక పాప ఉండగా విడిపోయిన తర్వాత పాప శ్రీజ దగ్గరే పెరుగుతుంది. ఆ తర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టిన శిరీష్ బీజేపీలో చేరి కొంత యాక్టివ్ అయ్యారు. 2019లో ఆయన రెండో వివాహం చేసుకున్నారు. ఇక తాజాగా ఆయన అనారోగ్య కారణాలతో కన్ను మూసినట్లు సమాచారం అందుతోంది. లంగ్స్ డామేజ్ కావడంతో ఆయన ఆసుపత్రి పాలయ్యారు. ఆసుపత్రిలోనే చికిత్స తీసుకుంటూ ఆయన కన్నుమూసినట్లు తెలుస్తోంది. ఇక దానికి సంబంధించిన పూర్తి సమాచారం అయితే తెలియాల్సి ఉంది.



### గుడిసె వాసులకు న్యాయం చేయాలని

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు

- సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందన
- గుడిసె వాసులకు న్యాయం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు

అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో భూదాన భూమిలో 8వేల గుడిసెలు వేసుకున్న వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి కలిశారు. సంవత్సరం ఆరు నెలలుగా ఎండ వాన అని లెక్క చేయకుండా చిన్నపిల్లలతో నిరుపేద ప్రజలు అక్కడ జీవిస్తున్నారని, ఆ గుడిసెల్లో నివసించే ప్రజలందరూ చిన్న, మధ్య తరగతి వర్గాలకు చెందినటువంటి ప్రజలని తెలిపారు. దాదాపు 400 మంది విద్యార్థులు అక్కడినుంచే స్కూల్స్కు వెళ్తున్నారు. భూదాన భూమి పేదలకే చెందే విధంగా చూడాలని, మౌలిక సదుపాయాలైన కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులతో రెవిన్యూ పోలీస్ అధికారులు కుమ్మక్కయి ఈ నెల 13వ తేదీన గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారని సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి గుడిసె వాసులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు సిపిఐ నాయకులు తెలిపారు.



## ఈ నెల 21న శ్రీనగర్ కు ప్రధాని మోదీ

న్యూ ఢిల్లీ ప్రభాత సూర్యుడు

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21న ప్రధాని మోదీ జమ్ముకశ్మీర్ లో పర్యటిస్తారని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ వెల్లడిరచారు. శ్రీనగర్ లో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధానితో కలిసి దాదాపు 9000 మంది యోగా చేస్తారని పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్లోని 20 జిల్లాల ప్రజలను వర్చువల్ గా కనెక్ట్ చేస్తామని, దాదాపు 50,000 మందికి పైగా ప్రజలు కశ్మీర్ నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.



## అవిశ్వాసానికి పావులు


- వరంగల్ మేయర్ సుధారాణిపై పదవి గండం
- బిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లు రహస్య సమావేశం

**వరంగల్ ప్రభాత సూర్యుడు** గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బిఆర్ఎస్ కార్పొరేటర్లు పావులు కదుపుతున్నారు. బిజెపి కార్పొరేటర్ మరి కొంతమంది అధికార కాంగ్రెస్ వారిని పార్టీని కలుపుకొని అవిశ్వాస తీర్మానం పెట్టాలని పట్టుదలతో మంతనాలు సాగిస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ , తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, డిప్యూటీ మేయర్ రిజ్వాన్ షమీం మసుద్ తో పాటు పలు డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు సమావేశం అయ్యారు. ప్రస్తుతం పాలక మండలి లో బిఆర్ఎస్ కు 22 మంది కార్పొరేటర్లు ఉండగా బిజెపికి 10 మంది, కాంగ్రెస్కు 34 మంది ఉన్నారు. అవిశ్వాస తీర్మానంపై నోటీసు ఇవ్వాలంటే 36 మంది కార్పొరేటర్లు సంతకాలు పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం టిఆర్ఎస్ బిజెపి కార్పొరేటర్లతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కలిసి వస్తేనే అవిశ్వాసం తీర్మానం పెట్టే పరిస్థితి ఉంటుంది.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీ

ఖమ్మం - ప్రభాత సూర్యుడు

రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీ ని తీసుకు వస్తామని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదని విమర్శించారు. త్వరలోనే ఆ స్థలాలను హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారం, పది రోజుల్లోనే దానికి సంబంధించిన జీవో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అలాగే హైదరాబాద్లో మిగిలిపోయిన మిగతా జర్నలిస్టులకు, జిల్లాలు, మండలాల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీని తీసుక వస్తున్నామని చెప్పారు. గతంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవో ఆగిపోయిందని తెలిపారు. మరొక స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించామని ఆ ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ప్రకటించారు.



అక్రిడిటేషన్ల గడువు ఈ నెలాఖరు తో ముగుస్తున్నదని, మరో మూడు మాసాల పాటు గడువు పెంచుతున్నామని దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఒకటి వెలువడనున్నాయని మంత్రి పేర్కొన్నారు. వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఐజేయూ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.



## బస్ స్టేషన్ లో పుట్టిన చిన్నారికి జీవితకాలం ఉచిత బస్ పాస్

### డెలివరీ చేసి మానవత్వం చాటిన ఆర్టీసీ సిబ్బందికి ఘన సన్మానం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కరీంనగర్ బస్ స్టేషన్ లో పుట్టిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్ ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్ ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్ ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. కరీంనగర్ బస్ స్టేషన్ లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్ భవన్ లో బుధవారం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ నెల 16న కుమారి అనే గర్భిణీ, తన భర్తతో కలిసి భద్రాచలం బస్సు కోసం కరీంనగర్ బస్ స్టేషన్ కు వచ్చారు. ఆమెకు బస్ స్టేషన్ లో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ లోగా నొప్పులు ఎక్కువ కావడంతో.. ఆర్టీసీ మహిళా సిబ్బంది ముందుకు వచ్చారు. చీరలను అడ్డుపెట్టి నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల పుట్టింది. అనంతరం అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడిరచారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి.. సకాలంలో కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవాని, రేణుక, రజనీ కృష్ణ, అంజయ్య సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతర్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. వారి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలి

- ములుగు జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి
- అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు
- త్వరలోనే ఐటిడిఏ పాలక మండలి సమావేశం
- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

జయశంకర్ భూపాలపల్లి ప్రభాత సూర్యుడు

గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని, ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని , అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ,త్వరలోనే ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయం లో ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. , జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బి.గితే లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ



గిరిజన సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఐటీడీఏ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని త్వరలోనే ఎన్నో సంవత్సరాలుగా పెండిరగ్లో ఉన్న పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు నెలలుగా పెండిగ్ లో ఉన్నా అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని , వసతి గృహాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని , కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు అనే వార్తలు రాకూడదని ఐటీడీఏ పాఠశాలలో మెరుగైన మార్పులు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్యం పట్ల వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని గుత్తి కోయా ప్రాంతాలలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వరదల సమయంలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆసుపత్రులకు తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆశ అంగన్వాడీల సమన్వయంతో పని చేస్తూ గ్రామాలలో వైద్య సదుపాయాలు కల్పించాలని గిరిజనులకు ఆరోగ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇప్పపువ్వు చెట్ల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తద్వారా గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు అడవి పచ్చదనంగా మారుతుందని ఇప్పపువ్వు , గింజల సేకరణ ద్వారా గిరిజనులకు ఉపాధి లభ్యం అవుతుంది కాబట్టి వాటి పెంపకంపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మాదక ద్రవ్యాలు డ్రగ్స్ మత్తు పదార్థాలు వంటి వాటిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సరిహద్దు దగ్గరగా ఉన్న నేపథ్యంలో జిల్లాలోకి మాదకద్రవ్యాలు వచ్చే అవకాశం ఉన్నందున సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. స్థానిక గిరిజన యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మారుమూల ప్రాంతాలలో ఉండే గుత్తి కోయ గ్రామాలకు రేషన్ బియ్యం పంపిణీలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా స్టాక్ రూమ్స్ ఏర్పాటు చేసుకోవాలని , మహిళలు స్వయం ఉపాధి కుటీర పరిశ్రమలను నెలకొల్పే అంశంలో బ్యాంకు లింకేజీ రుణాలు పొందడంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో పెండిరగ్లో ఉన్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని వరద ముంపు ప్రాంతాలలో ఫ్లెడ్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని గిరిజన ప్రాంతాలలో నిరంతరం విద్యుత్ సేవలు అందే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజల నుంచి వచ్చిన సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా జవాబుదారితనంగా వాటి సాధ్యాలను వెంటనే వారికి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఐటీడీఏ డిడి పోచాం, డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డాక్టర్ క్రాంతి కుమార్ , ఓ రాజ్ కుమార్, జిసిసి జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన , ఐటీడీఏ ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215